'యమదంష్ట్రిక'

'అరుణ'

విజయనగర సేనలు కళ్యాణికోటను ముట్టడించి అప్పటికి ఇరవై రోజులయింది. కోటను వశం చేసుకోవటం అనుకున్నంత తేలిక కాదని అనిపిస్తున్నది. సుల్తానుల వంశంలో అధిక సంఖ్యలో ఫిరంగులు, తుపాకులు వున్నై. వాటితో రాగి ముక్కలు చిల్లరపైసలు దట్టించి నిప్పుముద్దలు శరపరంపరగా విజయనగర సేనలపై కురిపిస్తున్నారు. అప్పటికీ రాయల సేనలు పౌరుషంతో ముందుకు చొచ్చుకు పోతున్నై. కాని ఆ అగ్ని వర్షానికి తట్టుకోలేకపోతున్నై. తెగించి కోట సమీపించినవారిని సుల్తాను సేనలు కోటగోడల పైనించి కాగేనూనె కుమ్మరించి, రాళ్లు పడదోసి ఈటెలు, బాణాలు విసిరి సంహరించి, వారు పడిపోగా ఆనంద పారవశ్యంతో కేరింతలు కొడుతున్నారు. రాయల సైనికుల పౌరుష పరాక్రమాలు వ్యర్థమై పోతున్నై.

బీజపూరు సుల్తాన్ అదిల్షా చెల్లాచెదరైన తన సేనను కూడ తీసుకుని అళియరామరాయల సేనని చుట్టుముట్టాడు. హిందూ సేనకి సరుకులూ, సహాయం అందకుండా అడ్డం తగులుతున్నారు. ఇంతేకాకుండా తన అశ్విక దళాన్ని చుట్టూచేర్చి విజయనగరసేనకు బయటి వారితో ఎటువంటి సంబంధాలు లేకుండా పూరిగా బంధించివేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. దీంతో వీరికి ఆహార పానీయాల సరఫరా కూడా కష్టమైపోయింది.

వీరోత్సాహంతో ఉరకలు వేసుకుంటూ వచ్చిన విజయనగర సైన్యోత్సాహం సన్నగిలుతున్నది. అగ్నివర్షంతో క్షతగాత్రులు ఎక్కువైనారు. ఏనుగలు సహితం ముందుకు నడవటానికి వెనకాడుతున్నై. వాటిపైన నిప్పుముద్దలుపడి అవి భయంతో తమ సేనలనే నేలకేసి మప్పగిస్తున్నై.

ఈ ముట్టడిలో రామరాయలకు కుడిభుజంగా నిలిచి పోరుతున్న కెళదిపుర ఇక్కేరి సదాశివ నాయకుడు అమిత పరాక్రమం చూపిస్తున్నాడు. కొత్త వ్యూహాలు పన్నుతున్నాడు. రెండేసి ఏనుగులపైన పెద్ద చెక్కబల్లలు పేర్పించి, వాటిని మట్టితో కప్పి వాటి మాటున సేనావాహినిని నడిపించాడు. ఈ మట్టి అటకలు కొంతవరకు అగ్నివర్షాన్ని అడ్డుకోకలిగినై. వాటి సహాయంతో కోటగోడను ఒకవైపు మందు

గుండుతో బీటలు వాయుగొట్టి అమితోత్సాహంతో ముందుకుపోతున్న ఈ సేనకి అనుకోకుండా అవాంతరం వచ్చింది. ఫిరంగి గుండొకటి ఏనుగల్లో ఒకదానికి తగలడంతో అది బాధతో ఘీంకరిస్తూ పిచ్చిపట్టినట్టై వశంతప్పి చెక్కలని పడదోసి మిగతా ఏనుగలను కూడా వెనక్కు ఈడ్చుకుపోయింది.

ఇది ఇట్లావుండగా బీజాపూర్ సుల్తాన్‌కు వేరే సేనావాహిని తోడుగా చేరబోతున్నదన్నవార్త విజయనగర సేనలలో అలజడి రేపింది. అదేకనక జరిగితే కోటలోనివారికి, బైటి సుల్తాను సేనలకీ మధ్య వీరి పని అడకత్తెరలో పోకచెక్కవలే అవుతుంది. ఏమిటి చేయటం పాలుపోకుండా వుంది.

అందరూ ఖిన్నులై వున్నారు. సేనాపతులు దండ నాయకులు, సామంత నాయకులు సదాశివ నాయకుడు, వెంకటాద్రి, తిరుమల రాయలు, అనంత నాయకుడు, ఒకరేమిటి అందరూ ఏదేదో చర్చిస్తున్నారు. ఎవరికి తోచిన సలహా వారు అందిస్తున్నారు. ఆవేశాలు పెరుగుతున్నాయి. వారిలో వారికే స్పర్థలు, మాటపట్టింపులు వస్తున్నాయి. రెండు పక్షాలుగా విడిపోయినారు. ఒక పక్షం నిరాశవాదులు. వారివాదం కళ్యాణికోట నిర్భేద్యం అని, పట్టనలవి కానిదని, దీనికితోడు కోట లోపలి శత్రుసేనలు, బైటచుట్టుకుని ఉన్న బిజాపూర్ సేనలమధ్య ఇరుక్కుపోయి ప్రాణాలతో బైటపడటం దుర్లభం అని అంటున్నారు. పైపెచ్చు ఆహారపదార్థాల నిలవ రోజు రోజుకీ క్షీణిస్తున్నది. కొత్త పదార్థాలు రావటంజరగదు. ఇవి చాలనట్టు బీజాపూర్‌వారికి అండగా కొత్త సేనలురాబోతున్నవి. అదేజరిగితే ఓటమి తప్పదు. నాశనం తప్పదని వారివాదన. కనక ఏదో విధంగా సంధి చేసుకోవటమే వుత్తమ మార్గమని వారు అభిప్రాయం వెలిబుచ్చారు.

రెండవ పక్షంవారు వీరినిచూసి అవహేళన ప్రారంభించారు. వీరు వుడుకు రక్తంతో వారిని పిరికిపందలని అనటం మొదలుపెట్టారు. కొత్త బలాలు వచ్చి చేరకముందే కోట నెట్లాగైనా వశం చేసుకోవాలని వీరి ఉద్దేశం. ఈ అభిప్రాయాన్ని ధృడపరచినవారు ఇక్కేరి సదాశివ నాయకుడు, ఫాజాఫర్, కరీంబేగ్. ఇరువర్గాలకి సమాధానం కుదరటంలేదు.

అళియరామరాయలు విశ్రాంతికోసంవ్యాహ్యాళికి సాగాడు. అతడు చుట్టూ జరుగుతున్న వ్యవహారాలను పరిశీలిస్తూ నడుస్తున్నాడు. శిథిలమైన డేరాలు, క్షతగాత్రులై బాధపడుతున్న భటులని, జంతువులని చూశాడు. సంభరాలన్నీ తరిగిపోతూ వొట్టిపోతున్న సామానుకొట్లని గమనించాడు. కేవలం ఆకలిని తీర్చటానికే అన్నట్టుగా జరుగుతున్న వంటలని చూశాడు. సేనాస్రవంతితో వచ్చిన అనుబంధ తండాలు కనిపించినాయి. ఆయుధాలు బాగుచేస్తున్నారు. కొంత మంది డేరాలు మళ్ళీ కుడుతున్నారు మరి కొంత మంది. కాని ఎవరిలోను మునపటి ఉత్సాహం కనపడటంలేదు. ఆశాభావం లేదు. నిర్లిప్తత, నిర్జీవంగా తిరగటమే కనపడుతున్నది. చూస్తున్న కొద్దీ రాయలు ఖిన్నుడౌతున్నాడు.

"నా తెలుగు పలుకు !!"

సీ॥ పదపదంబున గొప్ప పావన తజిల్కగా
పరిఢవిల్లిన యట్టి పసిడిపలుకు
అర్థమెఱుగని యట్టి యన్యభాషియుల
కును—మోహమును గూర్చుకొమరు పలుకు
ముక్కుమోమునులేని మొఱటు భాషల నెదు
ర్కొని నిల్చినట్టి ప్రాక్తనపుఁబలుకు
పండిమగ్గిన దోసపండు మాడ్కిని మొత్త
నైసుధల్ తలపించునట్టి పలుకు

గీ॥ అమరభాషామ తల్లి స్వయముగ గోరు
ముద్దలిడి పెంప ముద్దులమూట గట్టి
ఆంధ్రరస నాంచలముల వాహ్యాళిసేయు
తేనె యూటలఁజినుకు—నా తెలుగుపలుకు !!

సీ॥ తతబిధేళిమిః సుధా ధారాస్రవమ్ములౌ
పనసపండ్లకు నీడువచ్చునెద్ది ?
అపుడెఁదీసిన—పచ్చియారని డెందన
శ్రీకిఁదోడై మించి వెలుగునెద్ది ?
పండు వెన్నెలలోని పారిజాతపుపూల
పరిమళంబుల దోచి వరలు నెద్ది ?
గిరినిస్సరన్మనోహరప్రుషజ్జల పాత
మృదురావమున మ్రోగునదియు నెద్ది ?

వేదనాదంబు పంగీత స్వాదునాద
కోటిఁదనలోన జీర్ణించుకొన్న దెద్ది ?
అదియె మా కావ్యవీధి వాహ్యాళిసేయు
తేనెయూటల జినుకు—నా తెలుగు పలుకు !!

- ఖులుసు వేంకటేశ్వర్లు

తను విజయనగరంలో దండయాత్రకు బయలుదేరినప్పుడు ఏమి సంబరం, ఎంతకోలాహలం! ఎక్కడ చూసినా మంగళ వాద్యాలు, మంగళహారతులు. సేనలకు ఎదురుగా అలంకృత కన్యలు పూర్ణకుంభాలతో, మంగళ హారతులతో ఎదురొచ్చారు. వీరగంధాలు పూశారు, నుదుట విజయతిలకాలు దిద్దారు. మెడల్లో హారాలు వేసి విజయంతో తిరిగిరమ్మన్నారు. పట్టపుటేనుగను సింగారించి ముందునడిపించారు అబ్బ ఏమి ఉత్సాహం! మత్తగజాల ఘీంకారాలు, పంచ కళ్యాణుల సకిలింపులు, భూమిపై కాలు నిలుపలేవి ఆతృత సైనికుల వీరాలాపాలు చెప్పనలవి కాదు. రణభేరీల మోతలకి చెవులు గింగిర్లుఎత్తినై అవన్నీ ఇప్పుడేమైనై? ఈ దండయాత్ర విజయవంతం కాగలదని సిద్ధాంతులు పెట్టిన ముహూర్తం ఏమయింది ?

ఆ స్మృతులతో బాధపడుతూ నడుస్తున్న రాయలు తన అనుచరులని ఆగిపొమ్మని ఒక్కడే ఇంకొంచెం దూరం సాగి అక్కడొక రాతిమీద కూర్చున్నాడు ఆలోచనాపరుడై. కొంత సేపటికి అతడికి మాటలు లీలగా వినిపించినై ఇద్దరు సైనికులు మాట్లాడుకోడం విన్నాడు.

"ఒరే రంగా ఈ యుద్ధం నుంచి మనం ఇంటికి చేరతామని అనిపించటం లేదురా".

"అదేంటి పిన్నయ్యా, ఆ మాటలనవాక, హాయిగా ఇంటికెళ్తాం, ఈపాటి గాయాలు నీకెప్పుడూ తగల్లేదా ఏం?"

"పోరారంగా తాతకు దగ్గునేర్పుతావా? నేననేది ఈ గాయాల మాట కాదురా. అది సరే కాని నేనిప్పుడు చెప్పేది సరిగ్గా వినరా, నా దగ్గర మొన్న నాయకుడు మెచ్చి ఇచ్చిన ఈ హారం ఉంది. కొన్ని వరహాలున్నై. ఈ మధ్య తిమ్మరాజు చచ్చిపోతే నేను తీసుకున్న ఈ పచ్చల పిడి కత్తి వుంది. అన్నిటికన్నా ముఖ్యం నా మెడలోని

బంగారుతాడు. దానికి వేలాడే విరూపాక్షస్వామి మొహరు వున్నైరారంగా. ఈ విరూపాక్షుడి మొహరు మా కుల దైవం. మమ్మల్ని కాపాడే మా దైవం. అది పోతే ఆపద కలుగుతుందని మా నమ్మకం. ఈ మొహరు వంశానుగతంగా వస్తున్నది. నాకు తెలిసి మా ముత్తాత మా తాతకి, మా తాత నా తండ్రికి ఇచ్చాడు. జాగ్రత్తగా వాడుకోమంటూ నా తండ్రి నాకిచ్చాడు. నేను నా కొడుక్కివ్వాలి. ఈ దండయాత్రకి బయల్దేరేటప్పుడే ఇద్దామనుకున్నా. కాని మీ పిన్నమ్మ నాకిది రక్షణగా వుంటుందని వుంచుకోమని బలవంతం చేసింది, తియ్యనియ్యలేదు. నాకు ఇది చక్కటి ఒక ఎత్తు. ఆస్తి అంతా ఒక ఎత్తురా, అందుకని ఒకవేళ నే చచ్చిపోతే నా ఈ సొత్తులో నీకేది ధర్మంగా తోస్తే అది నువ్వుంచుకో. కాని మా వంశానుగతంగా వచ్చిన ఈ దండ మొహరు మాత్రం నా కొడుక్కివ్వు రంగా అంతేరా, చేస్తానని నాకు మాట ఇవ్వు అంటూ చేతిలో చెయ్యి వేయమన్నాడు, కళ్ళు తుడుచుకుంటూ.

" అట్లాగే పిన్నయ్యా, కాని నీ దండ నీ కొడుక్కి నువ్వే ఇచ్చుకుంటావు. మనం గెలుస్తాం చూడు" అని ఓదారుస్తూ చేతిలో చెయ్యి వేశాడు.

"ఏమోరా రంగా నాకానమ్మకం లేదు" అంటూ నిట్టూర్చిన శబ్దం వినవచ్చింది.

యమదంష్ట్రిక

రామరాయలు ఇదంతా వింటూ కొంత వరకు చూస్తూ వున్నాడు ముఖంలో ఒక వింత నవ్వు మెరిసింది కళ్ళల్లో కొత్తకాంతి ప్రవేశించింది. తన గుడారానికి తిరుగుముఖం పట్టాడు. అడుగులు బలంగా చురుగ్గా పడుతున్నాయి. మనసు తేలికపడ్డది. కొండంత దిగులుతో వెళ్ళిన అళియరాయలు తేలిక పడ్డ మనసుతో వస్తున్నాడు. దారిలో ఒక డేరాముందు బుర్రకథ చెప్తున్న ఇద్దర్ని చూశాడు. "అప్పుడే మయిందంటే తందానా.. ...మొగకాకి తన బిడ్డలు పాముపాత పడటం చూచి దుఃఖించి, తన భార్య దిగులు చూడలేక ఉపాయంగా రాజకుమారి ముత్యాలహారాన్ని ఆమె చూస్తూ వుండగా ముక్కున కరుచుకుని చెలికత్తెలు తనని అనుసరిస్తున్నట్టు గమనిస్తూ పుట్టదగ్గరికి ఎగురుతూవెళ్ళి పుట్టలో జారవిడిచింది... తందానా తానితందనా" అంటూ చెప్పడం విన్నాడు.

రామరాయలకు వుత్సాహం పురకలువేసింది. కాలు భూమిపై ఆనలేదు. తనవార్ని చేరాలన్న ఆతృతతో గబగబా నడుస్తున్నాడు. అప్రయత్నంగా కుడిచెయ్యి తన మొలనవున్న కటారి "యమదంష్ట్రిక" మీద పడ్డది. ఎడమచెయ్యి కోరమీసాలను పైకి మెలపెట్టింది.

అమితోత్సాహంతో తనవారిని చేరుకున్నాడు అందర్ని సమావేశపరిచాడు. ప్రస్తుతపరిస్థితుల్లో ఏమిచేయాలో వారి అభిప్రాయాలు చెప్పమన్నాడు. ఇరుపక్షాలవారి వ్యతిరేక అభిప్రాయాలనువిన్నాడు. కెళది సదాశివుడు, షేజాఫర్, కరీంబేగ్ యుద్ధానికి తొందరపడుతున్నారు వీరు తర్క వితర్కాలలో మునిగితేలుతుండగా ఒక విచిత్రంజరిగింది. వింత నవ్వొకటి ముఖాన ద్యోతక మవుతుండగా అళియ రామరాయలు తన సహజమైన దుందుడుకు తనంతో మొలలో వేలాడుతున్న కరవాలం "యమదంష్ట్రికను" సర్రున బైటకి లాగి, దానిలో తాపడంచేసిన వజ్రవైడూర్యాలు, పచ్చలు నీలాలు మిరుమిట్లు గొల్పుతూ వుండగా ఆకాశాన ఒక మెఱపు మెరిసిన చందాన దాన్ని బలంకొద్దీ కోటలోకి విసిరివేశాడు.

ఇది చూసిన అక్కడి విజయనగర సేనావాహిని యావత్తు నోట మాటరాక శిలాప్రతిమలై నిలిచారు. ఏమిటి ఈ రామరాయల వుద్దేశం? ఈ కరవాలంగురుదేవులు విద్యారణ్యుల వారు దైవాశీర్వాదంతో బుక్కరాజు చేతుల్లో పెట్టినది. ఇప్పుడు దీనిని ఈ తురుష్కుల కోటలోకి ఎందుకు విసిరివేసినట్లు అని ప్రాన్పడి చూడసాగారు.

చేష్టలుదక్కి నుంచున్న తన సేనావాహినిని చూసి రామరాయలు చిరునవ్వు చెదరకుండా 'సేనాపతులారా, దండనాధులారా, సామంత

M/S బాలాజీ ప్లైవుడ్స్
T.V. రాఘవయ్య పార్కు ఎదుట, బందరు రోడ్,
విజయవాడ - 2 ఫోన్ : 77103.
* అన్ని రకముల అద్దాలు, మిర్రర్స్, హార్డ్‌బోర్డ్స్, సన్‌గ్లాస్, వెల్వెకార్, లామినేటెడ్ షీట్లు ఫైరకషట్లు మరియు
* అన్నిరకముల ప్లైవుడ్స్ అల్యూమినియం ఛానెల్స్, ఫెవికాల్ హోల్‌సేల్ మరియు రిటైలు ధరలలో లభించును.
ANDHRA PRADESH DISTRIBUTORS FOR:
"TIGER BRAND" CHAIR SEAT & BACK, STOOL BEND, MAHA RAJA CHAIR SEAT & BACK
TIGER BRAND CPA CALCUTTA
SHAH ADS
KONARK

విజయవాడ నగర వికాసం!
విందులకు సుందర సదనం!!
హోటల్
అనుపమ
★★ సౌకర్యాలతో
కాళేశ్వరరావు రోడ్, విజయవాడ-2
ఫోన్: 61224 (6 లైన్స్)
* అందంగా తీర్చిదిద్దబడిన 'అనుపమ్ సూట్స్'
* రుచికరమైన పదార్థాలు శుచిగా అందించే ఏసి రెస్టారెంట్
* విందులకు, వివాహాది శుభకార్యములకు ప్రత్యేక ఏర్పాటు
VAANIKRISHNA

ప్రభువులారా, సోదర వీరాగ్రేసరులారా ఏమిటంత వింతగా చూస్తున్నారు ? విజయనగరరాజుల సింహాసన కిరీటాలతోపాటు వంశానుగతంగా అందుకుంటున్న దైవదత్తమైన ఆ వీరఖడ్గాన్ని నేను కోటలోకి విసిరింది చూశారుగా ? మీలో ఎవరు ఆ వీరఖడ్గాన్ని నాకు తెచ్చి ఇవ్వగలరు? ఆ గౌరవం ఎవరు దక్కించుకుంటారు?'' అన్నాడు

ఎవరు సమాధానం ఇవ్వలేదు. ఆ పని మాటలతో జరిగే పనికాదు కోట స్వాధీనమైతేనే ఆ యమదంష్ట్రిక తేవటం జరుగుతుంది. అది జరగకనే కదా ఇప్పుడీ చర్చలు. దీనికెవరు సమాధానం చెప్పగలరు ?

రామరాయలు వారి ముఖాలను తేరి చూస్తున్నాడు. ఒక్కొక్కరి ముఖమే రాయల చూపులు ఎదుర్కోలేక కిందికి వంగిపోతున్నవి.

రామరాయ భూవరుడి కళ్ళు కెంపుడాలు తిరుగుతున్నై. ముఖం గంభీరంగా మారుతున్నది. వారి నుద్దేశించి ఏమిటీవింత ! మీలో ఆనాటి ధీరులు లేరా ? వీరాగ్రేసరులు లేరా ? విజయనగర సామ్రాజ్యసేనలు నిర్వీర్యమైపోయినయ్యా? విజయనగర సామ్రాజ్య ఔన్నత్యం అడుగంటిపోవాల్సిందేనా? మీలో ఏ ఒక్కరికి ఆ ఖడ్గాన్ని తేగల ధైర్యసాహసాలు, పరాక్రమంలేదా? చేవచచ్చి కూర్చున్నారా...''

రాయల మాటలు కొరడాదెబ్బలవలె ఛల్లు ఛల్లుమని తగుల్తున్నై. వంగిపోయిన ముఖాలు ఒకటొకటే పౌరుషంతో పైకి లేస్తున్నై కళ్ళు ఎర్రబారుతున్నయ్.

అంతలో అందర్ని నెట్టుకుంటూ కెళది ప్రభువు ఇక్కేరి సదాశివ నాయకుడు ముందుకొచ్చాడు. ''ప్రభువులు దయతో ఈ కార్యం నా భుజస్కందాలపై పెట్టాలని నా ప్రార్థన. రేపు సూర్యుడు కుంక ముందు ప్రభువుల మొలను వ్రేలిన ఆ వీరఖడ్గాన్ని యధాస్థానం చేరుస్తానని మాట ఇస్తున్నాను. రేపు సూర్యాస్తమయవేళకు ప్రభువులవద్దకు ఖడ్గమో, నా మస్తకమో చేరుస్తాను'' అన్నాడు.

యమదంష్ట్రిక

''భళిభళి సదాశివ నాయకా నీ మాటలు నాకు మహదానందాన్ని కలిగించినై. మీ కెళది ప్రభువుల ధైర్య సాహసాలు, స్వామి భక్తి ఇంకొకమాటు చాటుకునే అవకాశంనీ చేజిక్కించుకున్నావు. ''శత్రుసప్తాంగ హరుడివి'' ఈ పని నీకెంతపాటిది. ఈ కార్య దురంధరులుగా మీకు తాంబూలమిస్తున్నాను. పుచ్చుకోవలిసింది'' అని సదాశివనాయకుడికి ''విజయోస్తు'' అంటూ తాంబూలమిచ్చాడు. మిగిలినవారివైపు చూస్తూ ''అయ్యలూ మిమ్మలను అవమానపరచటానికి నేనామాటలు అనలేదు. మీలో దాగివున్న పౌరుషాన్ని రెచ్చగొట్టాలనే అన్నాను. మీరందరూ ఒకటై సదాశివ నాయకునికి ఆసరాగా నిలిచి మాకు విజయం చేకూర్చాలని కోరుతున్నాను'' అన్నాడు.

రామరాయలకు జై. విరూపాక్షునికి జై అంటూ సదాశివనాయకుని తోడుగా అందరూ నిష్క్రమించారు.

కోటగోడలపైన అక్కడక్కడ కాగడాలు వెలుగుతూ ఆరుతూ వున్నయ్. దూరంగా రాయలసేనకు ఆవాసమైన గుడారాల్లో చాలాసేపు చెక్కలు కూరుస్తున్న మోతలు వినపడ్డయ్. దీపాల వెలుగు కనపడ్డది.

కోట చుట్టూ అంధకారం అలముకున్నది శత్రు శిబిరాలలో అంతసేపు దీపాలు వెలగడం చూసి కోటగోడలపైన సిపాయిలు కలవరపడ్డారు. చుట్టూ గాడాంధకారంతో కోటగోడల కింద ఏమి జరుగుతున్నదో కనిపెట్టటం కష్టంగావుంది. శత్రువులకి వెలుగులోవున్న తాము కనపడతారేకాని వాళ్ళు తమకి కనపడరు.

విజయనగర సేనలు తమని ఎదిరించటానికి ఆయత్తమై వస్తున్న సూచనలు కనపడుతున్నాయ్. ఆ చీకటిలో ఏమిటి చెయ్యడమా అనుకుంటూ ఎడమదిశ కోటగోడ దుర్భేద్యమనుకొని అక్కడి సేనలను తమకు అండగా తెచ్చుకున్నారు. ఇదే అదననుకున్న విజయనగర సేనలు ఆ పక్కనే ప్రేలుడు మందుపెట్టి గోడను పడగొట్టే యత్నాలు చేశారు.

కోట గోడలపైన దీపాలుదించి ఎత్తేలోపల ఎడమపక్క కోటగోడ వద్ద మందు గుండు ప్రేలిన శబ్దం వినవచ్చింది. కోటగోడల పైన కోటలోపలవున్న సిపాయిలు వైపు పరిగెత్తుతున్నారు. బురుజులపైని ఫిరంగులను ఎడమవైపుకి తిప్పి కాలుస్తున్నారు. ఇంతలో పెళపెళమంటూ ఆకాశం విచ్చినట్లు భూమి దద్దరిల్లేటట్టు మోతలు వినపడ్డాయ్. ఏమయిందో చూసేలోపలే కుంభస్థలాలు చిట్లే నెత్తుర్లు చిమ్ముతున్న గజదళం పెద్ద దుంగలతో ఢీకొట్టి కోట తలుపులు, గోడలు పడగొట్టి ఆవుసికి ఆగలేక ఎదురైన వాళ్ళను నేలరాస్తూ కోట లోపలికి పరుగు తీసినై.

వాటి వెనుక జయజయ ఘోషలునలుదిశలు నిండగా విజయనగర సేనావాహిని కోట లోపలకు చొరపడ్డది. అనుకోని ఈ హఠాత్ సంఘటనకి ద్రిమ్మెర్పడిన కోటలోని సైన్యానికి ఆయుధాలు ధరించే అవకాశం కూడా లేకుండా పోయింది. కొంతమంది తెగించి ఎదురుతిరిగినా వారిది కిందచెయ్యి కావటానికి ఎంతోసేపు పట్టలేదు. కోట అంతా జయధ్వానాలతో మారు మ్రోగింది. ఆనందోత్సాహాలు వెల్లి విరిసినై. కళ్ళు మిరుమిట్లు కొలుపుతూ దీపాలు వెలిగి కారుచీకట్లను పారద్రోలి దీపావళిని గుర్తుకుతెచ్చింది.

మరుసటి ఉదయం రామరాయలు అనుచరులతో విజయసభ తీర్చాడు. అందరు కనిపించారు కాని సదాశివ నాయకుడే లేడు. అందరి ముఖాలు ఆందోళన వెలిబుచ్చుతున్నాయ్. ఇంతలో బంగారు పళ్ళెరంలో ముఖమల్ వస్త్రాలమధ్యహరివిల్లేమోనని భ్రమ కలిగిస్తూ మెరుపులా మెరిసిపోతున్న ''యమదంష్ట్రిక'' కొలువై వుండగా హస్తారపదంగా సకల మర్యాదలతో దాన్ని పట్టుకొని సదాశివ నాయకుడు రామరాయలముందు అవీనత శిరస్కుడై నిలిచాడు. రామరాయలు అమితానందముతో ఖడ్గాన్ని తీసుకుని కనులకద్దుకుని వరలో జొనిపి సదాశివనాయకుని గుచ్చి కౌగిలించుకున్నాడు, ''శభాష్ సదాశివనాయకా. మా గౌరవాన్ని, విజయనగర ఔన్నత్యాన్ని నిలపెట్టిన వీరుడివి. కళ్యాణికోట గెలిచిన ''కోటి కోలాహలుడివి.'' నీ వంటి వారు వుండుటచేతనే విజయనగర సామ్రాజ్యం నేడింత ఉచ్ఛదశలో ఉన్నదంటూ మెచ్చుకొని విరివిగా ధన కనకవస్తు వాహనాలు బహూకరించి సన్మానించాడు.

ఆనందోత్సాహాలలో ఓలలాడుతున్న తన అనుచరుల మధ్యనుంచుని ఇనుమడించినదర్పంతో కుడిచేయి ''యమదంష్ట్రిక'' మీదవేసిన ఠీవిగా నుంచున్నాడు రామరాయలు. □